క్లుప్తంగా

దరఖాస్తు చేసుకోండి

లింగాలఘణపురం: స్థానిక మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ ఫస్టియర్ కోసం ఈ నెల 25 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ పుష్పకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు డబ్ల్యూ.డబ్ల్యూ.డబ్ల్యూ. టీఎస్ మోడల్‌స్కూల్.కామ్ వెబ్ సైట్‌లో వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు.

గౌరవ వేతనం ఇవ్వాలి



నర్మెట: రేషన్ డీలర్లకు ప్రభుత్వం గౌరవ వేతనం ప్రకటించాలని లేనిఖెడల జూన్ 5 నుంచి సమ్మెబాట పడతామని మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు బొడికె ఎల్లమ్మ లక్ష్మయ్య తెలిపారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు తహసీల్దార్ పారునంది శ్రీనివాస్‌కు శుక్రవారం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. డీలర్లు దామోదర్, బౌరగోని కృష్ణమూర్తి, లక్ష్మయ్య, జనార్దన్, నిఖిల్, శంకర్ నాయక్, సబ్బని శ్రీధర్, పాల్గొన్నారు.

ఒకరికి జైలు

దేవరుప్పుల : మద్యం సేవించి వాహనం నడిపిన ఒకరికి జైలు శిక్షతో పాటు జరిమానా విధించినట్లు ఎస్సై మునావత్ రమేష్‌నాయక్ తెలిపారు. ఈ నెల 15న మండల కేంద్రంలో యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బండకొత్తపల్లికి చెందిన కమ్మగాని శ్రీను డ్రంక్ అండ్ డ్రైవ్ మిషన్‌తో చెక్ చేయగా మద్యం సేవించినట్లు నిర్ధారణ అయింది. ఈ విషయమై శుక్రవారం జనగామ కోర్టుకు కానిస్టేబుల్ పెద్దోజు రవీందర్ సదరు వ్యక్తిని హాజరుపర్చగా సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ డి.వెంకటరామనర్సయ్య మూడు రోజులు జైలు శిక్షతోపాటు రూ. 1000 జరినామా విధించినట్లు ఎస్సై వివరించారు.

ఆత్మీయ సమ్మేళన సభను జయప్రదం చేయండి

దేవరుప్పుల : బీఆర్ఎస్ భవిష్యత్ దిశ, దశ నిర్వహించేందుకు దోహదపడే ఆత్మీయ సమ్మేళన సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జ్ బస్వ మల్లేశం పిలుపునిచ్చారు. శుక్రవారం ధారావత్‌తండాలో ఈ నెల 22న సింగరాజుపల్లిలో తలపెట్టిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన సభపై సమీక్ష చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గేమానాయక్, సుందర్‌రావిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రమేష్‌రెడ్డి, డైరెక్టర్ కొత్త జలందర్‌రెడ్డి, వైస్ఎంపీపీ కత్తు విజయ్‌కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'ఎన్ఎంఎంఎస్'కు ఎంపికైన అరవింద్

చిల్పూరు: మండలంలోని పల్లగుట్ట జెడ్పీఎస్ఎస్‌కు చెందిన ముడికె అరవింద్ 8వ తరగతి విద్యార్థి ఎన్ఎంఎం స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు హెచ్ఎం నర్సింహారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. క్రిష్టాజీగూడెంకు చెందిన అరవింద్ జెడ్పీఎస్ఎస్‌లో చదువుతున్నాడని, 2022–23 ఫైనల్ జాబితాలో ఈ స్కాలర్‌షిక్‌కు ఎంపికైనట్లు తెలిపారు. ఈ స్కాలర్‌షిప్ క్రింద విద్యార్థికి వరుసగా నాలుగేళ్లపాటు ఏడాదికి రూ.12వేలు చొప్పున వస్తాయన్నారు.

స్వదేశానికి వచ్చిన చైర్మన్

చిల్పూర్: మండలంలోని పల్లగుట్టకు చెందిన చిల్పూరు గుట్ట దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు విదేశీ పర్యటన ముగించుకుని శుక్రవారం గ్రామానికి చేరుకున్నాడు. పలువురు స్వాగతం పలికారు.

'కంటి వెలుగు'ప్రారంభం

దేవరుప్పుల : మండలంలోని అప్పిరెడ్డిపల్లెలో కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ పులగిళ్ల సుధాకర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అంధత్వంతో బాధపడుతున్న నిరుపేదలకు ఉచితంగా కంటి వెలుగులు నింపడం హర్షణీయమని అన్నారు. వైద్యులు మనోజ్, సూపర్ వైజర్ యూనీస్, ఆప్తాలమిస్ట్ రూన్సీ, ఏఎన్ఎంలు భాగ్య, విజయ, డీఓఏ జావీద్, జీపీ కార్యదర్శి అమరేందర్ పాల్గొన్నారు.

మహిళలకు చేయూత



పాలకుర్తి టౌన్ : మహిళల ఆర్థిక అభివృద్ధికి చేయూతనివ్వడానికి ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలు నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్‌కుమార్, జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కుట్టుమిషన్ శిక్షణ పొందిన మహిళలకు ఉచితంగా చీరలను పంపిణీ చేశారు. అశోక్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన వేడుకలు

జఫర్‌గఢ్ : పీసీసీ సభ్యులు గంగారపు అమృతరావు జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో కాంగ్రెస్ యువజన జిల్లా నాయకులు తాటికాయల రాజేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్ల పంపిణీతో పాటు పండ్ల పంపిణీ చేశారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్

● స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ రఘుచందర్

స్టేషన్‌ఘన్‌పూర్/జఫర్‌గడ్/పాలకుర్తిటౌన్/బచ్చన్నపేట/ రఘునాథపల్లి/తరిగొప్పుల: ఫర్టిలైజర్స్ షాపుల్లో ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని, పీడీ యాక్టు కేసులు నమోదు చేస్తామని స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ రఘుచందర్ హెచ్చరించారు. ఆయా గ్రామాల్లోని ఫర్టిలైజర్స్ షాపులను ఏసీపీ, సీఐ, వర్ధన్న పేట, జనగామ రూరల్ సీఐలు సదన్‌కుమార్, ఆర్. సంతోష్, రాఘవేందర్, జఫర్ గడ్, పాలకుర్తి, బచ్చ న్నపేట, రఘునాథపల్లి, రఘునాథపల్లి, తరిగొప్పుల ఎస్సైలు శంకర్ నాయక్,శ్రీకాంత్, నవీన్ కుమార్, శ్రావణ్‌కుమార్, నరేష్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయా షాపులలోని స్టాక్ రిజిష్టర్లను, షాపుల్లో ఉన్న విత్తనాల స్టాక్‌ను పరిశీలించారు. విత్తనాలు,ఎరువులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలని, ఫర్టిలైజర్ షాపుల వద్ద షాపులో ఉన్న స్టాక్, వాటి ధరలతో కూడిన పట్టికలను ఏర్పాటు చేయాలన్నారు. కాలం చెల్లిన విత్తనాలను ఎవ్వరూ విక్రయించవద్దని, రైతులను మోసం చేస్తే మూల్యం చెల్లించక తప్పదన్నారు. అధిక ధరలకు విక్రయించొద్దన్నారు. రైతులకు తప్పనిసరిగా వారు కొనుగోలు చేసిన విత్తన ప్యాకెట్లకు సంబంధించి రశీదులు ఇవ్వాలని ఆదేశించారు. వారి వెంట ఏఎస్ఐ, కానిస్టేబుళ్లు ఉన్నారు.



స్టేషన్‌ఘన్‌పూర్ : ఫర్టిలైజర్స్ షాపులో స్టాక్‌ను పరిశీలిస్తున్న ఏసీపీ రఘుచందర్, సీఐ



జఫర్‌గఢ్ : తనిఖీ చేస్తున్న సీఐ, ఎస్సై



రఘునాథపల్లి : తనిఖీ చేస్తున్నన సీఐ, ఎస్సైలు

ఆదర్శ కమ్యూనిస్టు నేత సుందరయ్య



లింగాలఘణపురం : సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న రమేష్



పాలకుర్తి టౌన్ : సుందరయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

లింగాలఘణపురం: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, స్వాతంత్ర్యపోరాట వీరుడు, కమ్యూనిస్టు గాంధీగా పేరుపొందిన పుచ్చలపల్లి సుందరయ్య ఆదర్శ కమ్యూనిస్టు నేత అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సింగారపు రమేష్ అన్నారు. శుక్రవారం సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా మండలంలోని పటేల్‌గూడెం సమీపంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గుడిసెవాసుల కాలనీ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు చిరంజీవి, యాకయ్య, ఉప్పలయ్య, రేణుక, రాజేశ్వరి, సరిత, సుజాత, శ్రీనివాస్, రమేష్, రాజు, రవి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి టౌన్ : ప్రజల మనిషి, దక్షిణ భారత దేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అన్నారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు సోమ సత్యం, సోమ అశోక్ బాబు, మాసంపెల్లి నాగయ్య, ముస్కు ఇంద్రరెడ్డి, సంపత్, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్ : అందరికి ఆదర్శనీయుడు, నిరాడంబరుడు పుచ్చపల్లి సుందరయ్య అని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు శ్రీను, తాటికాయల రేణుక, తాటికాయల అనిత, చిరంజీవి, రాజు, కాట శ్రీను, సురేష్, పాల్గొన్నారు.

పరామర్శ

స్టేషన్‌ఘన్‌పూర్: గత రెండు వారాలుగా పడిగాపులు పడుతున్నా తన ధాన్యం కొనుగోళ్లు చేయడం లేదని ఘన్‌పూర్ ఐకేపీ వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతు కామళ్ల వెంకటయ్య పురుగుల మందుతాగి గురువారం ఆత్మహత్యాయత్నం చేసుకోగా బీజేపీ రాష్ట్ర నాయకుడు బొజ్జపల్లి సుభాష్ శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రంలో బాధిత రైతును పరామర్శించారు. అనంతరం సెంటర్‌లో ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడి వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి రైతులకు న్యాయం చేయాలని, ఆయన వెంట బీజేపీ వరంగల్ పార్లమెంట్ కోకన్వీనర్ ఇనుగాల యుగేంధర్‌రెడ్డి, ఘన్‌పూర్ నియోజకవర్గ కన్వీనర్ ఐలోని అంజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గట్టు క్రిష్ణ, శ్రీను, శివ ఉన్నారు.

పట్టణం స్వచ్ఛతగా ఉండేలా చేయాలి

జనగామ : పట్టణం స్వచ్ఛతగా ఉండేలా కార్మికులు పని చేయాలని మునిసిపల్ చైర్‌పర్సన్ పోకల జమునలింగయ్య, కమిషనర్ రజిత అన్నారు. పట్టణంలో శుక్రవారం ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ ప్రారంభించారు. ప్రధాన రహదారుల డివైడర్లకు ఇరువైపులా ఉన్న మట్టితో పాటు పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో ఇన్‌చార్జ్ శానిటేషన్ ఇన్స్‌పెక్టర్ మల్లిగారి మధు, వార్డు ఆఫీసర్ సీహెచ్ నరసయ్య పాల్గొన్నారు.

బచ్చన్నపేట : గ్రామాల్లో జీపీ ట్రాక్టర్లలో తీసుకవచ్చే చెత్తను డంపింగ్ యార్డుల్లో వేరుచేసి వేయాలని ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించి పారిశుద్ధ్య పనులు, పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని వననర్సరీలలో మొక్కలకు నీళ్ల క్రమం తప్పకుండా పోయాలన్నారు.పారిశుద్ధ్యంపై స్పెషల్ డ్రైవ్ నడుస్తుందని జిల్లా అధికారులు ఏ సమయంలోనైనా తనిఖీలు చేపట్టవచ్చనని ఎంపీడీఓ అన్నారు. ఆయన వెంట సర్పంచ్‌లు ఉన్నారు.



జనగామ : పనులను పర్యవేక్షిస్తున్న సీపీ, కమిషనర్

రెగ్యులరైజ్‌పై వీఆర్ఏల హర్షం

జనగామ రూరల్/కొడకండ్ల/నర్మెట/బచ్చన్నపేట/పాలకుర్తి/చిల్పూరు/స్టేషన్‌ఘన్‌పూర్/జఫరగఢ్/తరిగొప్పుల/దేవరుప్పుల/లింగాలఘణపుర/రఘునాథపల్లి : వీఆర్ఏలను రెగ్యులరైజ్ చేస్తూ క్యాబినెట్‌లో నిర్ణయించడంపై అన్ని మండలాల్లోని వీఆర్ఏలు హర్షం వెలిబుచ్చారు. శుక్రవారం హసీల్దార్ కార్యాలయం ఎదుట సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం నిర్వహించారు.



పాలకుర్తిలో క్షీరాభిషేకం నిర్వహిస్తున్న వీఆర్ఏలు



జనగామ రూరల్‌లో..



స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

భూమి డబ్బు ఇవ్వాలని ధర్నా

పురుగుమందు డబ్బాలతో రైతుల నిరసన

జనగామ: తమకు భూమి సంబంధించిన డబ్బు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రైతులు బీఆర్ఎస్ పార్టీకి చెందిన నర్మెట పీఏసీఎస్ మాజీ చైర్మన్ పెద్ది రాజిరెడ్డి ఇంటి ఎదుట పురుగు మందు డబ్బాలతో ఆందోళనకు దిగిన సంఘటన శుక్రవారం జిల్లా కేంద్రంలో జరిగింది. బాధిత రైతుల కథనం ప్రకారం.. జనగామ మండలం ఎర్రగొల్లపహాడ్ రైతులు వంగాల శంకర్, వంగాల గోవర్ధన్‌కు చెందిన సుమారు 11 ఎకరాలకుపైగా వ్యవసాయ భూమిని మూడేళ్ల క్రితం పెద్ది రాజిరెడ్డి కొనుగోలు చేశాడు. రిజిస్ట్రేషన్ సమయంలో డబ్బులు చెల్లించగా.. రూ.11లక్షలకు పైగా బకాయి ఉంది. రాజిరెడ్డిపై నమ్మకంతో డబ్బు పూర్తిగా ఇవ్వకముందే రిజిస్ట్రేషన్ చేస్తే.. ఏళ్ల తరబడి తిప్పించుకుంటున్నాడని, అంతే కాకుండా తమ పేరిట ఉన్న మరికొంత భూమిని ఇతరుల పేరిట రిజిస్ట్రేషన్ చేశాడని వాపోయారు. డబ్బు అడిగిన ప్రతీసారి పోలీస్టేషన్‌కు పంపిస్తామని బెదిరిస్తున్నాడని.. న్యాయం చేయాలని రాజిరెడ్డి ఇంటి ఎదుట ధర్నాకు దిగామని చెప్పారు. పోలీసులు అక్కడికి చేరుకుని రైతుల చేతుల్లోని పురుగు మందు డబ్బాలను లాక్కున్నారు. ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని హామీ ఇవ్వడంతో విరమించారు. రైతులు కావాలని తనను బదునాం చేస్తున్నారని రాజిరెడ్డి వివరణ ఇచ్చారు. భూమి కొనుగోలు చేసిన సమయంలో మొత్తం డబ్బు ముట్టచెప్పానని చెప్పారు. అదనంగా భూమిని రిజిస్ట్రేషన్ చేసిన ఆరోపణల్లో నిజం లేదన్నారు.



పెద్దిరాజిరెడ్డి ఇంటి ముందు బైఠాయించిన రైతులు

బ్రిడ్జి నిర్మాణానికి రూ.3 కోట్లు మంజూరు

● ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

జనగామ రూరల్ : వేసవిలో ప్రజలు ఎక్కువగా వాహనాల రద్దీ ఉండక పోవడంతో ఇటీవల రెండు వైపుల వాహనాలు అనుమతించిన నేపథ్యంలో రాత్రి కల్వర్టు మధ్యలో భారీగుంత ఏర్పడగా గతంలో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా సీఎం కేసీఆర్ బ్రిడ్జి నిర్మాణంకు రూ.3 కోట్లు నిధులు మంజూరు చేశారని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. మండలంలోని వడ్లకొండ శివారు గానుగుపహడ్ క్రాస్‌వద్ద ఉన్న కల్వర్టు గురువారం రాత్రి కృంగిపోగా శుక్రవారం ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నర్మెట–హుస్నాబాద్‌కు వెళ్లే ప్రధాన రహదారి వడ్లకొండలో ఉన్న కల్వర్టు గత ఏడాది భారీవర్షాలకు కుంగిపోయిందన్నారు. అప్పటి నుంచి మరమ్మతులు చేపట్టి వన్ వే గా వాహనాలు నడిపించారు. బ్రిడ్జిపై రాకపోకలు బంద్ కావడంతో గానుపహాడ్ నుంచి వెళ్లడానికి ఇబ్బందులు లేకుండా పనులు చేపట్టాలని సంబంధిత ఆర్అండ్ బీ అధికారులతో ఎమ్మెల్యే ఫోన్ ద్వారా వివరించారు. అధికారులు తక్షణం తగు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల కళింగరాజు, సర్పంచ్ బోల్లం శారద, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్దె సిద్దిలింగం, ఆర్డీఓ మధుమోహన్, తహసీల్దార్ రవీందర్, ఈఈ హుస్సేన్, డీఈ అశోక్, అధికారులు పాల్గొన్నారు.



కల్వర్టును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

అధికారంలోకి రావడమే లక్ష్యం

● ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య

లింగాలఘణపురం: రాష్ట్రంలో మూడోసారి అధికారంలోకి రావడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ఆత్మీయ సమ్మేళనాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని నెల్లుట్ల శివారులోని భ్రమరాంభ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ రెండో క్లస్టర్ ఆత్మీయ సమ్మేళనం ఆ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ఆవిర్భావ అనంతరం అధికారంలోనికి వచ్చిన బీఆర్ఎస్‌తో నేడు అన్ని గ్రామాల రూపురేఖలే మా రాయని అన్నారు. నియోజకవర్గంలోని 85 వేల మందికి దళిత బంధు ఇప్పించేంత వరకు ప్రాణాలైన అడ్డేస్తానన్నారు. అలాగే స్టేషన్‌ఘన్‌పూర్‌లో 1.36 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని చెప్పారు. ఆత్మీయ అతిథిగా పాల్గొన్న ఎంపీ పసునూరి దయాకర్ మాట్లాడుతూ ఎంపీగా ఎవరు పిలిచినా అందుబాటులో ఉంటానన్నారు. అంతకు ముందు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి బైక్ ర్యాలీతో వచ్చారు.



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజయ్య

'డబుల్'ఇళ్ల కోసం కృషి చేస్తా

మండలంలోని ప్రింట్ మీడియా ఆధ్వర్యంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకోసం ఎమ్మెల్యే రాజయ్యకు వినతిపత్రం అందజేయగా సానుకూలంగా స్పందించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ జయశ్రీ ఉపేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ వంశీధర్‌రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ మార్కెట్ చైర్మన్ రాజు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గణపతి, ప్రధాన కార్యదర్శి శ్రీపాల్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ అంజనేయులు, నాయకులు నాగేందర్, రాజు, భాగ్యలక్ష్మి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

స్టెప్పులేసి..తొడగొడుతూ..

ఆత్మీయ సమ్మేళనంలో కళాకారుల పాటలకు ఎమ్మెల్యే రాజయ్య వేదికపై నుంచి లేసి పలుమార్లు ఆట పాటలతో స్టెప్పులేశారు.

సంక్షిప్త సమాచారం

గెలుపే లక్ష్యంగా సేవలు

పాలకుర్తి టౌన్: గెలుపే లక్ష్యంగా బీజేపీ సోషల్ మీడియా పని చేస్తుందని బీజేపీ పాలకుర్తి నియజవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ అన్నారు. శుక్రవారం స్థానిక శివం గార్డెన్‌లో జరిగిన సోషల్ మీడియా వర్క్‌షాపులో శ్రీమాన్ మాట్లాడుతూ ఇంటర్‌నెట్ ద్వారా మానవ సంబంధాలను అలవోకగా అ నుసంధానిస్తూ జాతీయవాద జర్నలిజానికి ఊపిరినిచ్చి బీజేపీ సోషల్ మీడియా రాష్ట్రంలో బీఆర్ఎస్ కుటుంబ పాలన అంతం చేసే విధంగా పని చేయాలన్నారు.. బీజేపీ వరంగల్ షోషల్ మీడియా కన్వీనర్ శ్రీరంగం సాగర్ మాట్లాడుతూ సోషల్ మీడియా వేదికగా ద్వారా ప్రజా సమస్యలపై వాస్తవాలను ప్రజలకు చెప్పాలని పిలుపు నిచ్చారు.

ప్రతి గింజనూ ప్రభుత్వమే కొంటుంది



పాలకుర్తి టౌన్: ప్రతి వరి ధాన్యపు గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని జెడ్పీ ఫ్లోర్ లీడర్, జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మల్లంపల్లి, వావిలాల, పాలకుర్తి, విస్నూర్, చెన్నూర్‌లో ధాన్యపు కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తాలు లేకుండా మ్యాచ్యూర్ వచ్చే విధంగా చూసుకోవాలన్నారు. అనుకున్న దానికంటే ఎక్కువగా కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చిందని, రైతులు నేరుగా రైస్ మిల్లులకు తీసుకువెళ్తే ఒక టన్నుకు రూ. 300 చొప్పున రవాణా ఖర్చులు ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు.

చిత్రజకు పీఆర్‌టీయూ పురస్కారం

దేవరుప్పుల : ఇటీవల విడుదలైన పది వార్షిక పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ హైస్కూల్ మండల టాపర్‌గా నిలిచిన కొంతం చిత్రజకు జిల్లా పీఆర్‌టీయు పక్షాన పురస్కారం లభించినట్లు హెచ్ఎం ఉపేందర్ తెలిపారు. ఈ పురస్కారాన్ని పీఆర్‌టీయూ రాష్ట్ర సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పింగిళి శ్రీపాల్‌రెడ్డి, బీరెల్లి కమలాకర్‌రావు, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ చేతుల మీదుగా అందుకున్నారు. మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు అంబటి అంజయ్య, బీకోజీనాయక్, తిరుపతిరెడ్డి, కిరణ్, నగేష్, కీమా, రాజు హర్షం వ్యక్తం చేశారు.

దాతల సహకారం మరువలేనిది

చిల్పూరు: గ్రామ దేవతల ఉత్సవాలకు దాతల సహకారం మరువలేనిదని బొడ్రాయి పునఃప్రతిష్ఠ ఉత్సవ కమిటీ చైర్మన్ గంగుల సంపత్‌రెడ్డి అన్నారు. మండలంలోని లింగంపల్లిలో జూన్ 7 నుంచి 9 వరకు నిర్వహించే బొడ్రాయి ప్రతిష్ఠ ఉత్సవాల కోసం విరాళాల సేకరణలో భాగంగా శుక్రవారం గ్రామానికి చెందిన మున్నూరు కాపు సంఘం బాధ్యులు రూ. 98వేలను చైర్మన్‌కు అందజేశారు. సమావేశంలో ఉపసర్పంచ్ కంకటి రాజన్న, కండ్లకోలు శ్రీను, రాజు, రమేష్, పాల్గొన్నారు.


రైతులను ఇబ్బందులకు గురిచేయద్దు

స్టేషన్‌ఘన్‌పూర్ : తరుగుపేరుతో ఆరుగాలం కష్టపడి పంటలు పండించిన రైతులను మిల్లర్లు చేస్తున్న దోపిడీని అరికట్టాలని సీపీఐ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఆర్‌డీఓ కార్యాలయంలో ఆర్‌డీఓ కృష్ణవేణికి వినతిపత్రాన్ని అందించారు. ఈసందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి తోట రమేష్, మండల నాయకుడు సముద్రాల రాజు మాట్లాడారు. గత పదిరోజులుగా రైతులను మిల్లర్లు ఇబ్బందులకు గురిచేస్తుండగా రైతులు ఆవేశంతో ధాన్యం తగులబెట్టడం, ఆత్మహత్యాయత్నాలు చేయడం జరగుతుందన్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని, ధాన్యాన్ని స్థానిక మిల్లులకే తరలించాలన్నా రు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న మిల్లర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు.

ప్రకృతి వనరుల దోపిడీని అరికట్టాలి

దేవరుప్పుల : అభివృద్ధి పనుల పేరిట కాంట్రాక్టర్లు చేస్తున్న ప్రకృతి వనరుల దోపిడీని అరికట్టాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయం ఎదుట పార్టీ ఆధ్వర్యంలో ఇసుక అక్రమ రవాణాను నిలువరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంతకాలం నుంచి దేవరుప్పుల ఎనగుట్టలు, వాగు నుండి అక్రమంగా మట్టి,ఇసుక రవాణా జరుగుతున్నా పర్యవేక్షణ అధికారులు నిర్లక్ష్యం వహించడం విచారకరమన్నారు. ఇసుక దందాను అధికారులు అరికట్టకుంటే కాంగ్రెస్ పక్షాన ఆందోళనను ఉధృతం చేస్తామన్నారు. ఈ విషయమై తహసీల్దార్ ఎడ్ల రవీందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలి



జనగామ రూరల్: గొర్రెల పంపిణీ పథకం కింద నగదు బదిలీ చేసి అక్రమాలను అరికట్టాలని జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి సాధం రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో జిల్లా అధ్యక్షుడు మోటే దేవేందర్ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గొర్రెల పంపిణీ వేగవంతం చేయాలని కేబినెట్‌లో అనడం తప్ప స్పష్టమైన ఆదేశాలు ఇవ్వలేదని ఇందుకు నిరసనగా ఈనెల 22న తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడిని జ యప్రదం చేయాలని కోరారు. నాయకులు చంద్రయ్య, యాదగిరి, బాలరాజు పాల్గొన్నారు.


బాధిత కుటుంబానికి పరామర్శ

చిల్పూరు : మండలంలోని వెంకటాద్రిపేట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ద్రాక్షపల్లి రాజేశ్వర్ తల్లి వజ్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నాయకులు సాదం గట్టయ్య, దేవి తిరుపతిరెడ్డి, మంతెన లవన్‌కుమార్, సాంబారి రాజేశ్వర్, నారగోని పరమేశ్వర్, కనకం మధుకర్, ప్రసాద్, రమేష్, రవి, అయిలయ్య, శ్రీను ఉన్నారు.

నేటి నుంచి బీరప్ప పండుగ

బచ్చన్నపేట : మండలంలోని నారాయణపురంలో కురుమల ఆరాధ్యదైవమైన శ్రీ బీరప్ప, కామరాతి పండుగను శనివారం నుంచి నిర్వంచనున్నట్లు శుక్రవారం కురుమ సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ శనివారం దేవుని మైలలు తీయుట, గద్దె బోనం, 21న బియ్యం సుంకు, లింగాలకు వెళ్లుట, 22న బీరప్ప, కామరాతి కల్యాణం, మంద మీద సరుగు, 23న కంసు కథ, రస్తు పంచుట, 24న బీరప్ప, కామరాతి నాగవెళ్లి, అక్క మహంకాళి, బోగన్న కథ, గొర్ల కల్యాణం, 25న గ్యారడి వేశం, బయ్యన్న పూజలను నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.

మండల కోఆర్డినేటర్‌గా జొన్నగోని కిష్టయ్య



తరిగొప్పుల : బీఆర్ఎస్ మండల కోఆర్డినేటర్‌గా అక్కరాజుపల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ జొన్నగోని కిష్టయ్యను నియమిస్తున్నట్లు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి శుక్రవారం ప్రకటించారు. ఈ సందర్భంగా కిష్టయ్య మాట్లాడుతూ ప్రతీ బీఆర్ఎస్ కార్యకర్తను కలుపుకుపోతూ పార్టీ అభ్యున్నతికి అహర్నిషలు పాటుపడుతానని అన్నారు.

సంతకాల సేకరణ

జనగామ రూరల్ : మహిళ రెజ్లర్స్‌పై లెంగికంగా వేధింపులకు పాల్పడిన ఎంపీ బ్రిజేష్ భూషన్‌ను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని కోరుతూ ఐద్వా ఆధ్వర్యంలో జనగామ బస్టాండ్‌లో శుక్రవారం సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య మాట్లాడుతూ ఎంపీ బ్రిజేష్ భూషన్ సింగ్ మహిళ రెజ్లర్స్‌ను ఇబ్బందులకు గురి చేసిన కేంద్ర ప్రభుత్వం ఇంత వరకు కేసు నమోదు చేయకపోవడం దారుణం అన్నారు. అంతర్జాతీయ పతకాలు సాధించిన క్రీడాకారులకు న్యాయం చేయాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ శబాన, చీర రజిత, అంజమ్మ, శ్రీలత, చంద్రకళ పాల్గొన్నారు.

ఇంటింటికీ పార్టీ విజన్

● టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చేపూరి వినోద్

స్టేషన్‌ఘన్‌పూర్: రాహుల్‌గాంధీ సందేశం, కాంగ్రెస్ పార్టీ విజన్‌ను నియోజకవర్గంలో ఇంటింటికీ తీసుకెళ్లడమే తన లక్ష్యమని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చేపూరి వినోద్ అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాల అవినీతిపై ప్రజలను చైతన్యం చేయడానికి హాథ్ సే హాథ్ జోడో అభియాన్ యాత్రలో భాగంగా శుక్రవారం ఛాగల్లు, రాఘవాపూర్, మీదికొండ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించాయని ధ్వజమెత్తారు. నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఇద్దరూ డిప్యూటీ సీఎంలుగా పనిచేసినా అభివృద్ధి శూన్యమని ఎద్దేవా చేశారు. ఘన్‌పూర్‌లో వంద పడకల ఆస్పత్రి, ఫైర్ స్టేషన్, డబుల్ బెడ్రూం ఇళ్లు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల తదితర హామీలన్నీ అటకెక్కాయన్నారు. కార్యక్రమంలో కుందూరు వెంకట్‌రెడ్డి, వినయ్, శ్యాంబాబు, గోవర్దన్, ఏలియా తదితరులు పాల్గొన్నారు.